## భారత్ మరియు బంగ్లాదేశ్ ల మధ్య భూభాగాల మార్పిడి

జులై 31, 2015

1. జూన్ 6-7, 2015 న ప్రధాన మంత్రి నరేంద్ర మోది గారి బంగ్లాదేశ్ పర్యటన సమయములో, భారత్ మరియు బంగ్లాదేశ్ ల మధ్య అంగీకరించిన చర్యల ప్రకారం, భారత్ లో వున్న బంగ్లాదేశ్ భూభాగాలు మరియు బంగ్లాదేశ్ లో వున్న భారత్ భూభాగాలు 31 జులై 2015 అర్ధరాత్రి నుండి భౌతికముగా వారి వారి దేశాలకు మార్పిడి అవుతాయి. బంగ్లాదేశ్ లో 111 భారత్ భూభాగాలు వుండగా భారత్ లో 51 బంగ్లాదేశ్ భూభాగాలు వున్నాయి. 1974 భూ సరిహద్దు అంగీకారం మరియు 2011 ప్రోటోకాల్ ప్రకారం వీటి మార్పిడి జరగవలసివుండగా, ప్రధాన మంత్రి మోది పర్యటన లో దీనికి సంబంధించిన ఆమోద పత్రాలు (ఇన్స్ట్రుమెంట్ ఆఫ్ రాటిఫికేషన్) రెండు దేశాలు మార్పిడి చేసుకొన్నాయి.
2. ప్రధాన మంత్రి మోదీ పర్యటన అనంతరం, భూభాగాలలో నివసిస్తున్న నివాసితులు జాతీయత ఎంపిక విషయములో వారి ఇష్టాన్ని కనుగొనడానికి చాలా పని జరిగింది. నివాసితుల ఎంపికను తెలుసుకొనేందుకు భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం, బంగ్లాదేశ్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ మరియు DM కూచ్ బెహార్ మరియు లల్మోనిర్హాట్, పంచగర్హ్, కురిగ్రామ్ DCలు ఓ పద్ధతైన మరియు సమన్వయ ధోరణి లో పనిచేశారు. జులై 6-16, 2015 ల మధ్య భారత్ మరియు బంగ్లాదేశ్ ల నుండి 75 టీములు ఈ భూభాగాలలో తిరిగి నివాసితుల నుండి వారి ఇష్టాన్ని తెలుసుకున్నారు. ఈ పర్యవేక్షణ సమయములో, రెండు ప్రభుత్వాల నుండి 30 మంది ఆబ్సర్వర్లు కూడా ఆ భూభాగాలలో వున్నారు. ఈ సంయుక్త అభ్యాసం నుండి అందిన డాటా ను ప్రస్తుతం భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం మరియు బంగ్లాదేశ్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ తనిఖీ చేస్తున్నది.
3. భూభాగ నివాసితుల జాతీయత ఎంపిక తెలుసుకొనే కార్యక్రమము విజయవంతముగా పూర్తి అయిన పిమ్మట, బంగ్లాదేశ్ లోని భారత భూభాగములో నివసిస్తూ భారత జాతీయత కోరిన నివాసితులను భారత ప్రధాన

భూభాగములోనికి తేవడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. నిర్ణయించబడిన తేదీ నవంబర్ 30, 2015 కల్లా ఈ నివాసితులను ఏ ఇబ్బంది లేకుండా తీసుకురావటానికి రెండు ప్రభుత్వాలు దగ్గరిగా కలిసి పనిచేస్తున్నాయి.

4. భారత్ మరియు బంగ్లాదేశ్ లకు జులై 31, 2015, ఓ చరిత్రాత్మక దినముగా మిగిలిపోతుంది. స్వాతంత్ర సమయం నుండి కొనసాగుతున్న ఓ చిక్కు సమస్య పరిష్కారము ను ఈ రోజు గుర్తు చేస్తుంది. ఈ రోజు నుండి ఇరు వైపుల భూభాగ నివాసితులు భారత్ లేక బంగ్లాదేశ్ జాతీయతను , వారు కోరుకున్న విధముగా, అందుకుంటారు మరియు ఆ ప్రకారం ఆయా ప్రభుత్వాలు తమ తమ నాగరికులకు అందిస్తున్న పౌర సేవలు, విద్యా, ఆరోగ్య సేవలు మరియు ఇతర సౌకర్యాలకు హక్కుదార్లు అవుతారు.
5. 1974 భూ సరిహద్దు అంగీకారం మరియు 2011 ప్రోటోకాల్ లోని ఇతర దశల అమలు భారత ప్రభుత్వం మరియు బంగ్లాదేశ్ ల మధ్య అంగీకరించబడిన విధివిధానాల ప్రకారం జరుగుతుంది.

న్యూ ఢిల్లీ

జులై 31, 2015